క్లుప్తంగా

నేడు భారీ అన్న సమారాధన



కడియపులంక హరిహరక్షేత్రం వద్ద భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న డీఎస్పీ వేంకటేశ్వరరావు

కడియం: మండలంలోని కడియపులంకలోని శ్రీ హరిహర మహాక్షేత్రంలో సోమవారం కార్తిక మాస మహాన్న సమారాధనకు సర్వం సిద్ధం చేశారు. ఆలయ కమిటీ పర్యవేక్షణలో ఏటా కార్తిక మాసంలో వచ్చే మాస శివరాత్రి రోజున వేల మంది భక్తులకు మహా అన్నదానం చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది చివరి కార్తిక సోమవారం కావడం..మాస శివ రాత్రి కావడంతో భక్త జన సందోహం భారీగా తరలి వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తు న్నారు. దీంతో వేలాది మందికి అన్నదాన ఏర్పాట్లు చేపట్టారు. ఈ మేరకు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ చైర్మన్ మార్గాని సత్యనారాయణ పోలీసులను కోరారు. ఈ మేరకు దక్షిణ మండలం డీఎస్పీ వేంకటేశ్వరరావు ఆలయ పరిసరాలను ఆది వారం పరిశీలించారు. కడియం పోలీసు ఇన్ స్పెక్టర్ పీవీజీ తిలక్‌కు పలు సూచనలు చేశారు. 30 మంది పోలీసు సిబ్బందితో భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ రహదారి, కెనాల్ తదితర చోట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ పల్లా సత్యనారాయణ మూర్తి, నర్సరీ రంగ ప్రముఖులు పాల్గొన్నారు.

‘నేను మేల్కొల్పుటకే గాని బోధించుటకు రాలేదు’



పాదయాత్ర చేస్తున్న మెహర్‌బాబా భక్తులు

సీటీఆర్ఐ: నేను మేల్కొల్పుటకే గాని బోధించడానికి రాలేదని అవతార్ మెహర్ బాబా సూక్తుల ప్రకారం అందరం చైతన్యవంతులు కావాలని అవతార్ మెహర్‌బాబా ఆంధ్రా సెంటర్ అధ్యక్షుడు బి.రామకృష్ణయ్య అన్నారు. ఆదివారం స్థానిక సీతంపేటలో ఉన్న మెహర్‌బాబా ఆలయం నుంచి కొవ్వూరులో ఉన్న మెహర్ స్థాన్ వరకు ప్రపంచ శాంతి కోసం పాదయాత్ర చేశారు. సుమారు 200 మంది చైతన్య రథం ముందుకు సాగుతుండగా మెహర్ పాటలు పాడుకుంటూ వెళ్లారు. ఈ కార్యక్రమంలో శ్యామ్‌బాబు, మెహర్‌బాబా భక్తులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ప్రకాశం నగర్: ప్రభుత్వం 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని 104 ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఆదివారం స్థానిక టీటీఆర్ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు ×ఆలపాటి లక్ష్మణరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 104ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించి, రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా ట్రెజరర్ ఆజాం, డివిజన్ నాయకులు, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన డ్రైవర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

ఉత్సాహంగా పాలిటెక్నిక్ రీజనల్ స్పోర్ట్స్ మీట్

రాజమహేంద్రవరం రూరల్: 26వ ఇంటర్ పాలిటెక్నిక్ రీజనల్ స్పోర్ట్స్అండ్ గేమ్స్‌మీట్‌లో భాగంగా మూడవరోజు ఆదివారం ఆర్ట్స్‌కళాశాల మైదానంలో అథ్లెటిక్స్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.నాగేశ్వరరావు ఈ పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, జావెలిన్‌త్రో, డిస్కస్‌త్రో, హైజంప్, లాంగ్‌జంప్, షాట్‌పుట్ పోటీలు నిర్వహించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని 20 పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారని జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం ఉదయం 10.00 గంటలకు జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో విజేతలకు బహుమతి ప్రదానం ఉంటుందన్నారు.

ఘనంగా మానవ హక్కుల దినోత్సవం

ప్రకాశం నగర్ : ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట గల అంబేడ్కర్ కాంస్య విగ్రహం వద్ద మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఉద్యోగ నాయకులు కోరుకొండ చిరంజీవి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ భారత రాజ్యాంగంలో మానవ హక్కులకు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చారని తెలిపారు. అంతకుముందు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎస్సీ, ఎస్టీ నాయకులు తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, కోరుకొండ మురళీ కృష్ణ, మోత నాగలక్ష్మి, ఉసురుమర్తి రామారావు, పాము బాబురావు పాల్గొన్నారు.

కన్నుల పండువగా కోటి దీపోత్సవం



కోటి దీపోత్సవంలో పాల్గొన్న ఎంపీ భరత్, షర్మిలారెడ్డి తదితరులు



దీప కాంతులతో మెరిసిపోతున్న ప్రాంగణం

వైభవంగా షిరిడి సాయిబాబా ఆరాధన

సీటీఆర్ఐ: కోటి దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు. కార్తికమాసాన్ని పురస్కరించుకుని లోక కల్యాణార్థం ఆదిమూలం రామకృష్ణ, లక్ష్మీ పద్మజ దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి వి.టి.డిగ్రీ కళాశాల ఆవరణలో కోటిదీపోత్సవం, శ్రీషిరిడి సాయిబాబా ఆరాధన మహోత్సవం వైభవంగా, కన్నులపండువగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కోటీ దీపోత్సవంతో ఆ ప్రాంతమంతా కాంతులీనింది. ఎంపీ భరత్ మాట్లాడుతూ దీపం పరబ్రహ్మ స్వరూపమన్నారన్నారు. అటువంటి దీపాన్ని కార్తిక మాసంలో వెలిగిస్తే సకల శుభాలు కలుగుతాయని, ఆ పరమేశ్వరుడు ఆశీస్సులు లభిస్తాయన్నారు. ఇంత పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని కోటి దీపాలను వెలగించడంతో ఈ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభని సంతరించుకుందన్నారు. ఈ కార్యక్రమాన్ని తలపెట్టిన రామకృష్ణ దంపతులను అభినందించారు. రుడా మాజీ చైర్ పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కోటి దీపోత్సవం, షిరిడీ సాయిబాబా ఆరాధనలో పాల్గొన్న భక్తులందరికీ సాయిబాబా స్పటికమాల, పాదుకలు, రక్షాబంధన్, కాశీ విబూది, చతుర్ముఖ రుద్రాక్ష ప్రసాదంగా అందచేశారు.

రైతులకు అండగా ప్రభుత్వం



హుకుంపేటలో పాడిరైతులకు దాణాను పంపిణీ చేస్తున్న నాగేశ్వర్

రాజమహేంద్రవరం రూరల్: మిచాంగ్ తుపాను వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఏపీగ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. ఆదివారం వెంకటనగరం, హుకుంపేట గ్రామాల్లో మిచాంగ్ తుపాను నేపథ్యంలో పాడిరైతులకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంపూర్ణ మిశ్రమ పశుదాణా పంపిణీలో భాగంగా దాణాను ఉచితంగా ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. నాగేశ్వర్ మాట్లాడుతూ మండలంలోని వెంకటనగరం, రాజవోలు, హుకుంపేట గ్రామాల్లోని 278మంది పాడిరైతులకు సంబంధించిన 1,450 పశువులకు 25 మెట్రిక్ టన్నుల దాణాలను అందజేశామన్నారు. మిచాంగ్ తుపాను నేపథ్యంలో రూరల్ నియోజకవర్గంలో పంటలు కోల్పోయిన రైతులను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందన్నారు. ఏ ఒక్క రైతూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అన్ని రకాల సేవలు అందిస్తామన్నారు. వెంకటనగరం, హుకుంపేట పశువైద్యులు డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ సౌమ్య, హుకుంపేట సొసైటీ అధ్యక్షుడు బొప్పన సుబ్బారావు, వైఎస్సార్ సీపీ నేతలు మోర్తా రమేష్, కొల్లపు వెంకన్న, కొల్లపు శ్రీను, పసలపూడి శ్రీనివాస్, బండి నాగేశ్వరరావు, కుప్పాలరాంబాబు, షేక్‌మీరావలి, చిర్రాగణేష్, చీరారాజు, బీదంరాజు, కామిరెడ్డి పెద్దకాపు, ఎస్‌కే ఇబ్రహీం, రాంబాబు పాల్గొన్నారు.

చిన్నారుల్లో సృజనాత్మకతకు పునాది చిత్రలేఖనం



చిత్ర లేఖనం పోటీల్లో విద్యార్థులు గీసిన చిత్రాలను చూపుతున్న దృశ్యం

ప్రకాశం నగర్ : చిన్నారులలో సృజనాత్మకతకు పునాది చిత్రలేఖనం అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం దామెర్ల రామారావు, సపాద శత జయంతి(125వ)పురస్కరించుకుని గోదావరి బాలోత్సవం, మాదేటి రాజాజీ ఆర్ట్ అకాడమీ, గోదావరి జిల్లాల కార్టూనిస్ట్ సంఘం, ఫోరం ఫర్ ఆర్టిస్ట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో దానవాయిపేట మున్సిపల్ హైస్కూలులో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోదావరి బాలోత్సవం అధ్యక్షుడు ఎస్.కృష్ణకుమార్ అధ్యక్షత వహించారు. తొలుత దామెర్ల రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెవీవీ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు చల్లా రవికుమార్ మాట్లాడుతూ దామెర్ల రామారావు గీసిన చిత్రాలు ఇప్పటికీ సజీవం అని వివరించారు. దామెర్ల రామారావు మనవడు కెప్టెన్ డెన్నిస్ దామెర్ల మాట్లాడుతూ తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చిన్న వయసులోనే కెప్టెన్ స్థాయికి చేరుకున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫోరం ఫర్ ఆర్టిస్ట్‌ల తరఫున సునీల్‌కుమార్, గోదావరి జిల్లాల కార్టూనిస్టు సంఘం తరఫున కార్టూనిస్టు శేఖర్, జాషువ సాంస్కృతిక కేంద్రం తరఫున జి.నారాయణరావు, మాదేటి రాజాజీ ఆర్ట్ అకాడమీ తరఫున మాదేటి రవి, గోదావరి బాలోత్సవం బృందం తరఫున పి.తులసి పాల్గొన్నారు.

సోమనవారితోటలో చోరీ

రాజమహేంద్రవరం రూరల్: ఇంటిలో ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి రెండుకాసుల బంగారు వస్తువులు, కొంతనగదు చోరీ చేశారని బొమ్మూరు సోమనవారితోటకు చెందిన తిరుమల సత్యనారాయణ ఆదివారం బొమ్మూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం తిరుమల సత్యనారాయణ హార్లిక్స్ ఫ్యాక్టరీలో పనిచేస్తుంటారు. శనివారం మధ్యాహ్నం డ్యూటీకి వెళ్లగా, భార్య, పిల్లలు షాపింగ్‌కు వెళ్లారు. రాత్రి 9.30 గంటలకు డ్యూటీ దిగి సత్యనారాయణ ఇంటికిరాగా తలుపులు పగలుగొట్టి బీరువాలోని రెండుకాసులు బంగారు వస్తువులు, కొంత నగదు చోరీ చేశారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేషనల్ కరాటే పోటీల్లో విజయకేతనం



నేషనల్ కరాటే పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులు

ధవళేశ్వరం: నేషనల్ కరాటే పోటీల్లో ధవళేశ్వరం విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. కాకినాడ జిల్లా సామర్లకోటలో ఆదివారం జరిగిన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్-2023లో డ్రీమ్స్ విద్యార్థులు తొమ్మిది బంగారు పతకాలు,నాలుగు రజత పతకాలు,రెండు కాంస్య పతకాలతో పాటు బెస్ట్ స్కూల్ పెర్ఫార్మెన్స్ అవార్డును కైవసం చేసుకున్నారు. స్పారింగ్ విభాగంలో రఘుపాత్రుని రోషిని శ్రీసాయి గౌరి,బత్తుల మేరీగ్రేస్,టేకుమూడి శార్వాణి,దంగేటి మధుసత్యశ్రీ, గల్లా ఆనంద్‌రాజ్, కాజులూటి దరహాస్, గొర్లి త్రినేత్ర,పాత్తూరి సత్య మహేంద్రవర్మ, గుంజే వెంకన్న మొదటి స్థానాన్ని సాధించి బంగారు పతకాలను కై వసం చేసుకున్నారు. సమనసి ఆదిచర్చిత, జంగా హర్షిత ,బొక్కా తనీష్,కాత్రు విజయ్ ద్వితీయ స్థానాలను కైవసం చేసుకుని రజత పతకాలను సాధించారు. నూకల లీలా కార్తికేయ, కొప్పిశెట్టి షణ్ముఖచరణ్ తృతీయ స్థానాలను సాధించి కాంస్య పతకాలను కై వసం చేసుకున్నారు. అన్నీ విభాగాల్లో డ్రీమ్స్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపడంతో స్కూల్‌కు బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డును ప్రదానం చేశారు.

సమాజానికి సంస్కర్తలు అవసరం



పుస్తకావిష్కరణ చేస్తున్న మూర్తి తదితరులు

సీటీఆర్ఐ: సమాజానికి సంఘసంస్కర్తలు అవసరమని కళాగౌతమి వ్యవస్థాపకుడు బీవీఎస్ మూర్తి అన్నారు. స్థానిక కందుకూరి వీరేశలింగం నాటక సమాజం ప్రాంగణంలో వీరేశలింగం దంపతుల సమాధుల వద్ద, కళాగౌతమి ఆధ్వర్యంలో ప్రతి రెండవ ఆదివారం జరిగే రచయితల సమావేశంలో అధ్యక్షుడు ఎస్.కె .వి.టి. ఆంధ్రోపన్యాసకులు డాక్టర్ పీవీబీ సంజీవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎస్.కె .ఆర్. విశ్రాంత అధ్యాపకురాలు డాక్టర్ కాసా జయప్రద మాట్లాడుతూ కందుకూరి వ్యయ ప్రయాసలకు ఓర్చి 60 వితంతు వివాహాలను చేయడానికి ఎంత కష్టపడి ఉంటారో అన్నారు. వారి సతీమణి రాజ్యలక్ష్మమ్మ ఆయనకు ఎంతో తోడ్పాటు నిచ్చి, ఈ క్రతువులో భాగస్వాములయ్యారన్నారు. అధ్యక్షుడు డాక్టర్ పి .వి. బి సంజీవరావు మాట్లాడుతూ కవిత్వం వలన కవుల వలన సంఘంలో మార్పు తేవచ్చునని అన్నారు. ఈ సమాజంలో ప్రజలకు దశ దిశ చూపించేది రచనలు, కవిత్వమేనని అన్నారు. పుస్తక పరిచయంలో భాగంగా వివి సుబ్రహ్మణ్యం, డాక్టర్ బి.రమాదేవి, శివాజీ పుత్రుడు శంభాజీ గురించి అతని వీరత్వం గురించి, శింగరాజు శ్రీ రామకృష్ణ ప్రసాద రావు రాసిన, శ్రీ శంభు భారతం పుస్తక సమీక్ష చేశారు.

దేవాంగులు ఉన్నత స్థాయికి ఎదగాలి

- ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వర్
- ఘనంగా వన సమారాధన



దేవాంగ వన సమారాధనలో మాట్లాడుతున్న చందన నాగేశ్వర్



ఉసిరిచెట్టు వద్ద పూజలు చేస్తున్న వైఎస్సార్ సీపీ సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి

రాజమహేంద్రవరం రూరల్: దేవాంగ సంఘీయులు రాజకీయంగాను, యువత ఉన్నత చదువులు చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని ఏపీగ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. రాజమండ్రి దేవాంగ సంక్షేమ సంఘం, శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి కల్యాణ మంటపం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన దేవాంగ వనభోజనాలకు దేవాంగ సంఘీయులు 20 వేల మందికి పైగా తరలివచ్చారు. ఆదివారం స్థానిక జాతీయ రహదారి పక్కనగల చెరుకూరి తోటలో జరిగిన దేవాంగ వన సమారాధనకు తొలుత దేవాంగ కురువృద్ధుడు, సంఘం ప్రధాన కార్యదర్శి కాలెపు సత్యనారాయణమూర్తి, అధ్యక్షుడు రొబ్బి విజయశేఖర్, కల్యాణ మంటపం అధ్యక్షుడు గంపా సోమలింగేశ్వరరావు (గంపా బాబు) ఆధ్వర్యంలో కార్తిక మాసం సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివుడికి అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. 12 రకాల రుచికరమైన వంటకాలను తయారు చేయించారు. 20 స్టాల్స్ ను ఏర్పాటుచేసి నగరంలో ఉన్న వార్డులలోని సంఘాలకు సంబంధించిన 400 మంది కమిటీ సభ్యులకు నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. వనభోజనాలకు తరలివచ్చిన దేవాంగ సంఘీయులకు ఇచ్చిన కూపన్ల ద్వారా లాటరీ తీసి బహుమతులను అందజేశారు. సాంస్కృతిక ప్రదర్శనలలో పాల్గొన్న కళాకారులు, తదితరులకు బహుమతులు అందజేశారు. రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పుచ్చల రామకృష్ణ, బీరక శ్యామలరావు, కే.కే.సంజీవరావు, పడాల వీరభద్రరావు, నల్లా రామారావు, చింతా చలపతిరావు మాజీ కార్పొరేటర్ బళ్ళా సత్యవతి, శ్రీనివాస్, పిచ్చుక అనిల్ కుమార్, పూర్ణిమ ప్రసాద్, అల్లాడ సూర్యప్రకాశరావు, శ్యామలాదేవి పాల్గొన్నారు.

వెలమ సామాజిక వర్గం ఆధ్వర్యంలో..

వెలమ సామాజికవర్గాన్ని గుర్తించి, అవకాశాలు ఇచ్చే పార్టీలకే తమ మద్దతు ఉంటుందని వెలమ సంఘ నేతలు అన్నారు. రాజమహేంద్రవరం రూరల్ నామవరం సమీపంలోని గొర్లి సూరి అప్పారావు తోటలో వెలమ కార్తిక వన సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. నగర వెలమ సంఘం అధ్యక్షుడు కిలపర్తి శ్రీనివాస్, కార్యదర్శి సప్పా వెంకరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వెలమ సంఘం పెద్దలు మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ఆర్యాపురం బ్యాంక్ మాజీ చైర్మన్ చల్లా శంకరరావు, ఇన్నీసుపేట కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ కోళ్ల అచ్యుతరామారావు(బాబు), టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, నాయకులు అల్లు బాబి, నర్సిపల్లి హారిక, వాసిరెడ్డి కృష్ణ, చలుమూరు శ్రీనివాస్, బండారు మధు, కొల్లి బుజ్జి, కొల్లి గోపి, సత్యనారాయణ పాల్గొన్నారు.

పద్మశాలీయ సంఘ ఆధ్వర్యంలో..

కడియం: పద్మశాలీయ సంఘస్తుల వన సమారాధన స్థానిక వీరవరం రోడ్డులోని సంగీత నర్సరీలో ఆదివారం ఘనంగా జరిగింది. సంఘస్తులు పెద్ద ఎత్తున కుటుంబ సమేతంగా కార్యక్రమంలో పాల్గొని ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో ఏపీ స్టేట్ గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ దొంతంశెట్టి వీరభద్రయ్య, నాయకుల తమ్మిశెట్టి ప్రసాద్, నందం వీరబాబు, పొన్నగంటి లోవరాజు, బడిగంటి బూసయ్య, మంచిశెట్టి రాజు పాల్గొన్నారు.

బుర్రిలంకలో..

కడియం: మండలంలోని బుర్రిలంకలో గల ఈశ్వర ఫామ్స్ అండ్ నర్సరీలో వైఎస్సార్‌సీపీ జేసీఎస్ కన్వీనర్ తాడాల విష్ణుచక్రవర్తి ఆధ్వర్యంలో కార్తిక వనభోజనాలు జరిగాయి. వైఎస్సార్ సీపీ సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, ఏపీ స్టేట్ గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు, పార్టీ రాష్ట్రకార్యదర్శి గిరజాల వీర్రాజు, మండల పార్టీ అధ్యక్షుడు యాదల సతీష్‌చంద్రస్టాలిన్, వీరభద్రయ్య, మద్దాల అను, పోసికుమార్, సరితారాణి పాల్గొన్నారు.

అందరినీ ఏకం చేసేందుకే వన సమారాధనలు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వేణుగోపాలకృష్ణ, పక్కన ఎంపీ భరత్‌రామ్

రాజానగరం: సంఘం విలువను, అవసరాన్ని తెలియజేసి, అందరినీ సమష్టిగా కలిపేందుకే కార్తిక వన సమారాధనలని రాష్ట్ర వెనుకబడిన కులాల సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. లాలాచెరువులోని గోదావరి మహాపుష్కరవనంలో ఆదివారం జరిగిన శెట్టిబలిజ, గౌడ, ఈడిగ, శ్రీశయన, యాత సామాజిక వర్గీయుల కార్తిక వన సమారాధనలో మంత్రి పాల్గొన్నారు. ఉన్నత స్థానంలో ఉన్నవాడు తన వారిని కూడా ఉన్నత స్థాయికి తీసుకువెళ్లేందుకు అవసరమైన చేయూతనివ్వాలన్నారు. అందుకు రాజకీయ ప్రాధాన్యం ఉంటేనే రాజకీయంగా మన వాటాను పొందగలమని, మన వారికి చేయూతనివ్వగలమన్నారు. ఎంతో కష్టతరమైన కల్లుగీత వృత్తి ద్వారా మన ఎదుగుదలకు పూర్వీకులు ఎంతో శ్రమించారన్నారు. అయితే మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ఎంతోమంది ఎదుగుదలకు కారణమైందన్నారు. మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ సంఘీయులంతా పరస్పర సహాయ సహకారాలను అందించుకుంటూ మనందరి ప్రగతికి తోడ్పడాలన్నారు. రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్ మాట్లాడుతూ రాజకీయంగా ఎదగాలంటే సమష్టి కృషి అవసరమని, ఎన్నికలలో పోటీ చేసి మనవారి గెలుపుకు సమష్టిగా పనిచేసి, ఐక్యతను చాటాలన్నారు. ఐదు కులాల పేర్లతో ఉన్న మనమంతా ఒక్కటేనని, అంతా కల్లుగీత కులస్తులమేనన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహనరావు, నాయకులు గుడూరి శ్రీనివాస్, రౌతు శిరీష, మార్గాని నాగేశ్వరరావు, కడలి వెంకటేశ్వరరావు, బుడ్డిగ శ్రీనివాస్, రెడ్డిరాజు, కుడిపూడి సారధి, మార్గాని చంటిబాబు పాల్గొన్నారు.

వేగంగా సుగర్ వ్యాధి స్క్రీనింగ్‌లు



సెమినార్‌లో జ్యోతి వెలిగిస్తున్న వీసీ కోరుకొండ బాబ్జి, వైద్య నిపుణులు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): సుగర్ వ్యాధిగ్రస్తులకు రాష్ట్ర ప్రభుత్వం స్క్రీనింగ్ పరీక్షలు వేగవంతం చేసిందని, దీనివల్ల వ్యాధి వచ్చిన వారిని త్వరగా గుర్తించి మెరుగైన వైద్య చికిత్సలు ప్రారంభించే అవకాశం ఉందని వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కోరుకొండ బాబ్జి అన్నారు. స్థానికంగా ఉన్న ఒక హోటల్‌లో ఏపీడీఎఫ్ 32వ జాతీయ సెమినార్ ఆదివారం ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే ఈ సెమినార్‌కు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన నిష్ణాతులైన వైద్యులు, పరిశోధకులు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైన కోరుకొండ బాబ్జి మాట్లాడుతూ కొత్తగా వస్తున్న వైద్యులు సేవలు అందించడమే కాకుండా మధుమేహ వ్యాధిపై రీసెర్చ్‌ల వైపు దృష్టి సారించాలన్నారు. దిశగా చెన్నైకి చెందిన మోహన్ డయాబెటిస్ వైద్యులు డాక్టర్ మోహన్ మాట్లాడుతూ సుగర్ వ్యాధి అనేది పూర్తిగా తగ్గిపోతుందా అని చాలా అంది అనుమానపడుతుంటారు. అయితే తగ్గిపోతుందా లేదా అనేది ముఖ్యం కాదని, నియంత్రణలో ఉంచుకుంటే 100 సంవత్సరాలైన ఎటువంటి సమస్యలు లేకుండా జీవించవచ్చు. ఈ వ్యాధి తగ్గుతుందా లేదా అనే ఆలోచనలతో ఒత్తిడి పెరిగి ఆయుష్షు తగ్గిపోతుందన్నారు. వెల్లూరు క్రిస్టియన్ మెడికల్ కళాశాల ప్రొఫెసర్ నిహాల్ థామస్ మాట్లాడుతూ ఈ మధ్య ఊబకాయం లేని వాళ్లలోను సుగర్ వ్యాధి చూస్తున్నామని, సన్నగా ఉన్న వారిలోను ఈ వ్యాధి వస్తుందన్నారు. ఊబకాయం లేకుండా షుగర్ వ్యాధి ఉన్న వారిని ఏ విధంగా వైద్య చికిత్సలు అందించాలి, ఏ రకమైన వైద్యాలు అందుబాటులో ఉన్నాయో సెమినార్‌లో వివరించారు. చెన్నైకి చెందిన ప్రముఖ చెవి, గొంతు, ముక్కు వైద్యులు డాక్టర్ రవి రామలింగం మాట్లాడుతూ సుగర్ వ్యాధిగ్రస్తుల్లో చెవి, ముక్కు, గొంతుకు వచ్చే జబ్బులు అధికమవుతాయన్నారు. బెంగళూరుకి చెందిన ప్రముఖ వైద్యురాలు చిత్ర సెల్వన్ మాట్లాడుతూ ఇటీవల గర్భిణుల్లో మధుమేహం విపరీతంగా పెరిగిందని, ఈ వ్యాధిని ముందుగా కనిపెట్టకపోవడం వల్ల చాలామంది తల్లులు, వారికి పుట్టబోయే పిల్లలు సుగర్ వ్యాధికి గురవుతున్నారన్నారు. హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ పీవీ రావు మాట్లాడుతూ ఇప్పుడు వచ్చే సిమాగ్లోటైడ్ మందు రాబోయే రోజుల్లో రోగుల భవితవ్యాన్ని మార్చబోతోందన్నారు. సెక్రటరీగా కందుల సాయి, జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా డాక్టర్ వడ్డాది సురేష్, డాక్టర్ సుమంత్, ట్రెజరర్‌గా డాక్టర్ రామచంద్రగుప్త వ్యవహరించారు.

పోలవరం నిర్వాసితులకు ప్రత్యేక కోర్టు



సమావేశంలో మాట్లాడుతున్న సూర్యనారాయణ తదితరులు

సీటీఆర్ఐ: డిసెంబర్ 10న అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవాన్ని పోలవరం నిర్వాసితుల హక్కుల పోరాట దినంగా పాటించాలని, పోలవరం నిర్వాసితుల హక్కులు కూడా మానవహక్కుల కిందకే వస్తాయని ఆదివాసీ మహాసభ న్యాయ సలహాదారు అయినాపురపు సూర్యనారాయణ కోరారు. రాజమహేంద్రవరంలో పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కోర్టు నెలకొల్పాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు పోలవరం నిర్వాసితుల మానవహక్కులను ఉల్లంఘిస్తున్నాయని ఆరోపించారు. భూమిలేని ఎస్సీ, ఎస్టీ నిర్వాసితులకు ఒక్కొక్క కుటుంబానికి కనీసం ఎకరం భూమి ఇవ్వాలనీ కొత్త భూసేకరణ చట్టం చెబుతుందన్నారు. వీరభద్రారెడ్డి, మామిడి చిన్నారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన నాయకులు

రాజమహేంద్రవరం రూరల్: హుకుంపేట గ్రామ పంచాయతీ పరిధిలో సత్య చారిటబుల్ ట్రస్ట్ స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపకులు తమ్మ రవి ఆధ్వర్యంలో ఆదివారం గణేష్‌నగర్‌లో పోలేరమ్మ అమ్మవారి గుడి నుంచి గోల్డెన్ సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాలు వరకు మొక్కలు నాటారు. మత్సేటిప్రసాద్, బొప్పననానాజీ, దుద్దుపూడి రమేష్ చేతులమీదుగా ఈ మొక్కలు నాటారు.

శ్రీగౌరీ(గవర) సేవాసంఘం కార్యవర్గం



శ్రీగౌరీ సేవా సంఘం వన సమారాధనలో బహుమతులు అందజేస్తున్న నేతలు

రాజమహేంద్రవరం రూరల్: రాజమహేంద్రవరం శ్రీగౌరీ(గవర) సేవా సంఘం 43వ కార్తిక వనసమారాధన ఆదివారం బొమ్మూరులోని జీబీఆర్‌రోడ్‌లోని దండు వెంకట నరసింహకృష్ణంరాజు తోటలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్ష, కార్యదర్శులుగా ఆళ్ళవీర్రాజు, భీమరశెట్టి రమేష్, కోశాధికారి కోయిడాల మాలి నాయుడు, ఉపాధ్యక్షుడిగా బుద్దా శ్రీనివాసరావు, కర్రిలోవదుర్గారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా బొడ్డేడరాంబాబు,కొణతాలరామకృష్ణ, జాయింట్‌సెక్రటరీలుగా యల్లపు రామలింగేశ్వరరావు, బొడ్డేటి దొరబాబు, ఆరుగురిని కార్యకవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు సంఘ మాజీ అధ్యక్షుడు బుద్దారామచంద్రరావు తెలిపారు.